

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన ఎంఎల్‌ఏలు. చిత్రంలో రేగా కాంతారావు, సండ్ర వెంకటవీరయ్య, హరిప్రియ నాయక్, రాములు నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, కందాళ ఉపేందర్‌రెడ్డి




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం । 04 । ఆగష్టు । 2023 । పేజీలు : 11


# ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

- రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎఫ్ఆర్ఓ హత్య
- ఏడు నెలలోపే విచారణ పూర్తి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 3 (మనం ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాస్ రావు హత్య కేసులో ఇద్దరు నిందితులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జీవిత ఖైదు విధించింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసుకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం సంచలన తీర్పు వెలువరించారు . ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు హత్య కేసులో నిందితుల్లో ఇద్దరికీ జీవిత ఖైదు వీధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం, చంద్రుగొండ ఫారెస్ట్ , రేంజ్ రావికంపాడు సెక్షన్ శిక్షణ ఆఫీసర్ తేజావత్ రామారావు 2022 నవంబరు 22న ఉదయం 10 గంటల సమయంలో తాను మరియు చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు కలిసి పోకలగూడెం అటవీ ప్రాంతంలోని ప్లాంటేషన్ కు వెళ్ళి పరిశీలించి, దగ్గరలో ఉన్న 2లో..



ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాస్ రావు ఫైల్‌ఫొటో







విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న కలెక్టర్ వివి గౌతమ్

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 3(మనం న్యూస్) :** పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ స్థానిక ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శించి, పిల్లలతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో మమేకమై పాఠశాలలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 460 మంది పిల్లలున్నట్లు, ఉన్న టాయిలెట్ బ్లాకును బాలికల కోసం వినియోగిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు శైలజ తెలిపారు. స్పందించిన కలెక్టర్ టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు అన్ని సబ్జెక్టుల పుస్తకాలు, యూనిఫాం అందినది లేనిది, ఆంగ్ల బోధన విషయమై అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్యం దిశగా పట్టుదలతో శ్రమించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, సిఎంఓ రాజశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ నారాయణ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం

## దెబ్బతిన్న రోడ్లు ,పంటలను పరిశీలన రైతులతో మాట్లాడిన కేంద్ర కమిటీ సభ్యులు

**భద్రాచలం, ఆగష్టు 03 (మనం న్యూస్) :** ఎడతెరిపి లేని భారీ వర్షాలు, గోదావరి వరదలతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జాతీయ విపత్తులు, హెూం మంత్రిత్వ శాఖ సలహాదారు కునాల్ సత్యార్థి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్ పెండిచర్ డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ డిప్యూటీ డైరెక్టర్ భయా పాండే, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాసులు, ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ డా పొన్నుస్వామి, ఐఈఎస్ రీజినల్ అధికారి ఎస్కే కుష్వా అధికారుల బృందం బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లో పర్యటించారు. బుధవారం రాత్రి ఐటిసికి చేరుకున్న అధికారులు గురువారం ఉదయం వర్షాలు, వరదలు జరిగిన నష్టాలపై ఐటిడిఏ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లు, రహదారులు, పంటలు, లింకు రోడ్లు, పశుసంపద, మిషన్ బగీరథ పథకాలు, ఇరిగేషన్ చెక్ డ్యాంలను వివరించారు. అనంతరం బూర్గంపాడు. మండలం, గ్రామంలో పుల్తేరువాగు, కొల్లు చెరువులు, గోదావరి వరదల వల్ల దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి అయ్యారు. అనంతరం బూర్గంపాడు నుండి కుక్కునూరు వెళ్లే రహదారిలో కోతకు గురైన రహదారిని పరిశీలించారు. అక్కడి నుండి అశ్వాపురం మండలం ఆనందాపురంలో పర్యటించి దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక గత నెలలో కురిసిన భారీ వర్షాలు వల్ల అధిక వర్షపాతం నమోదైనట్లు వివరించారు. భారీ వర్షాలు, గోదావరికి ఎగువ నదుల నుండి వచ్చిన వరదల కారణంగా గత నెల 20వ తేదీన భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వరద వచ్చినట్లు తెలిపారు. తదుపరి 26వ తేదీ నుండి 28వ తేదీ మూడవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించినట్లు చెప్పారు. వర్షాలు, గోదావరి వరదల వల్ల జిల్లాలోని 11 మండలాల పరిధిలోని 84 గ్రామాలు ముంపుకు గురైనట్లు తెలిపారు. ముంపుకు గురైన గ్రామాల ప్రజలను 44 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. ముంపుకు గురైన 4454 కుటుంబాలకు చెందిన 14081 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి. ఎలాంటి ప్రమాదం వాటిల్ల రక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ఎన్టీఆర్ఎఫ్ టీములు, ఒక హెలికాప్టర్ అశ్వవసర సేవలకు అందుబాటులో ఉంచినట్లు 2లో..





# మద్యం దుకాణాల రిజర్వేషన్ల ఎంపిక

## కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 3 (మనంప్రతినిధి):** 2023-25 సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ప్రకారం రిజర్వేషన్ లను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గురువారం ఐడిఓసిలో కలెక్టర్ ఛాంబర్ లో ఎక్సైజ్ అధికారులు, ఎస్సి, ఎస్టీ, బిసి సంక్షేమ అధికారుల త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 88 మద్యం దుకాణాలకు గాను ఇది వరకే ఏజెన్సీ ప్రాతంలోని గిరిజనులకు కేటాయించిన 44 మద్యం దుకాణాలు పోను మిగిలిన 44 మద్యం దుకాణాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 13 మద్యం దుకాణాలకు రిజర్వేషన్లను లక్కీ డ్రా ద్వారా ఖరారు చేసినట్లు తెలిపారు. ఇందులో గౌడ కులానికి 06, ఎస్సీలకు 07 మద్యం దుకాణాలు డ్రా ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా గౌడ కులస్తులకు గెజిట్ సీరియల్ నెంబర్ 01,03,11,21,39,79 దుకాణాలు, ఎస్సిలకు 10,12,13,20,36,43,82 నెంబర్ దుకాణాలు ఎంపిక చేశామన్నారు. శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులను స్వీకరిస్తామని ఈ నెల 18 సాయంత్రం 6 గంటల వరకు అన్ని పనిదినాలలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, కొత్తగూడెం జిల్లా అబ్కారీ అధికారి జానయ్య, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారిణి అనసూయ, గిరిజన సంక్షేమశాఖ డిడి మనెమ్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఇందిర, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కోరం కనకయ్యావి మాయమాటలు

### ప్రజా ప్రతినిధుల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం..
### ఎమ్మెల్యే హరిప్రియ నాయక్
### తిరిగి గులాబీ తీర్థం పుచ్చుకున్న ఎంపీటీసీలు



**ఇల్లందు, ఆగస్టు 03 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం ఎంపీటీసీలు కొప్పురాయి చింత శాంత కుమారి కిష్టారం ఎంపీటీసీ పూణెం స్వప్న తడికలపూడి ఎంపిటిసి భానోత్ మౌనికలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం కనకయ్య ఇల్లందు పట్టణంలో జరిగిన చేరికల పేరుతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులనుమాట్లాడదామని పిలిచి మభ్యపెట్టి వారితో బలవంతంగా పార్టీ మారిపించారని, మరోసారి తమ ప్రజా ప్రతినిధుల జోలికి గాని కార్యకర్తల జోలికి గాని వస్తే చూస్తూ ఊరుకోమని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ మండిపడ్డారు. ఇల్లందు నియోజకవర్గం టేకులపల్లి మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ఇల్లందు నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా టేకులపల్లి మండలం అభివృద్ధిలో ఉరకలు పెడుతూ ఉంటే అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం కనకయ్య ఎంపీటీసీలు చింత శాంత కుమారి స్వప్న భానోత్ మౌనికలను తన మాయమాటలతో నమ్మించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారని విమర్శించారు. కోరం కనకయ్య వంచన మాటలు నమ్మిని ఎంపీటీసీలు తిరిగి గులాబీ జెండా నీడలోనే తమ ప్రయాణం అని తేల్చి చెప్పారని, ఇది నైతికంగా కోరం కనకయ్యకు ఒక చెంపపెట్టు లాంటిదని ఎద్దేవా చేశారు. తన టిక్కెట్టు తనకే వస్తుందో లేదో నన్ను భయంతో కోరం కనకయ్యా ఇలాంటి పన్నాగాలు పన్నుతున్నారని, కుట్రలు కుతంత్రాలు పన్నడంలో వారిని పొంగిలేటిని మించిన వారు లేరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర వరప్రసాద్, ఉపాధ్యక్షుడు చీమల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భానోత్ కిషన్ నాయక్, భూక్య పాప నాయక్, బోడ బాలు, సీనియర్ నాయకులు బానోత్ రామ అనంతల శీను, దళపతి శీను పాప నాయక్, పాల్గొన్నారు....

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగుల ఆవిష్కరణ

### – ఆవిష్కరించిన నగర మేయర్ నీరజ



**ఖమ్మం, ఆగష్టు 3(మనం న్యూస్) :** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను నగర మేయర్ పూనకొల్లు నీరజ గురువారం ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీరజ ఈ బ్యాగులను ఆవిష్కరించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య ను ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి ప్రత్యేకంగా జూట్ బ్యాగులను తయారు చేయించడం అభినందనీయమని మేయర్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి ఏటా జ్యూట్ బ్యాగులను తయారు చేసి ప్లాస్టిక్ నిషేధానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల చిన్నారులలో చిన్నప్పటినుండే ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈసారి దాదాపు 50 వేల రూపాయలు ఖర్చుతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ఈ బ్యాగులను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హరితహారం, సీడ్ బాల్స్ పంపిణీ, జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ నిర్వహిస్తున్నామని , ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రుల నుంచి, అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాణి, మహంతి తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. 115 మంది గజ ఈతగాళ్లను, 85 నాటుపడవులు, 5 వేల లీటర్లు డీజిల్, 2వేల లీటర్ల పెట్రోల్ అత్యవసర సేవలకు అందుబాటులో ఉంచామని చెప్పారు. చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండి అలుగులు పారుతుండటంతో ప్రమాదం వాటిల్లితే తక్షణమే రక్షణ చర్యలు చేపట్టేందుక 15 వేల ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో ప్రజలు రవాణా చేయడం వల్ల ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నందున రవాణా సేవలు నిలిపి వేసేందుకు బారికేడింగ్ ఏర్పాటుకు 70 ట్రాక్టర్లు, 16 లారీలు, 6 క్రేన్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రానున్న మూడు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచినట్లు చెప్పారు. 170 లైఫ్ జాకెట్లు, 118 లైఫ్ బాయిస్ అందుబాటులో ఉంచామని చెప్పారు. వరదల సహాయక చర్యలకు 23 మంది మండల ప్రత్యేక అధికారులు, 184 మంది గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, 548 మంది గ్రామ పంచాయతీ స్థాయి అధికారులు,7 మంది సెక్టోరియల్ అధికారులు, 42 మంది జోనల్ అధికారులు, 11 మంది మొబైల్ టీములను నియమించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. 103 ఆవాసాల్లో 11 చోట్ల మిషన్ బగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు మరమ్మత్తులు వాటిల్లినట్లు చెప్పారు. 6 మండలాల పరిధిలోని 9 గ్రామాల్లో 15 పశువులు, 19 మేకలు, 3030 కోళ్ళు చనిపోయినట్లు చెప్పారు. 41 గృహాలు పూర్తిగాను, 162 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు చెప్పారు. 16 మండలాల పరిధిలోని 44 గ్రామాలకు చెందిన 1402. మంది రైతులకు 3151 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 115 రోడ్లు మరమ్మత్తులకు గురైనట్లు చెప్పారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి 47 చోట్ల మరమ్మత్తులకు గురైనట్లు తెలిపారు. ఆర్ అండ్ శాఖ పరిధిలోని 61 ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నట్లు చెప్పారు.అనంతరం అశ్వాపురం మండల పరిధిలోని ఆనందాపురం గ్రామంలో వరద ముంపు వల్ల దెబ్బతిన్న పత్తి పంటను అదికారుల బృందం పరిశీలించింది. రైతులతో ముఖాముఖి అయిన అధికారుల బృందం వరదలు సంబవించినా మంపువాటిల్లని పంటలు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వర్షాలు, గోదావరి వరదలు వల్ల దెబ్బతిన్న పంటలు, రహదారులు క్షేత్రస్థాయిలో పరిశీలించామని, జరిగిన నష్టాలపై సమగ్ర నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి అందచేయనున్నట్లు అధికారుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్పీ డాక్టర్ వినీత్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్జు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈఈ మంగ్యా, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, పశుసంవర్ధక శాఖ డిడి పురందర్, మిషన్ బగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్యకేసులో..

(మొదటి పేజీ తరువాయి)

నేచురల్ రీజనరేషన్ పనులు చేస్తున్న వారి పనులను పరిశీలించి తిరిగి వెళుతుండగా, పోకలగూడం కంపార్ట్మెంట్ నెంబర్ 91, బెండలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రబోడు గొత్తికోయల గుంపు దగ్గరలో ఉన్న ప్లాంటేషన్ యొక్క వాచర్ భుక్య రాములు తమ వద్ద ఉన్న రావికంపాడు బేస్ క్యాంపు వాచర్ ప్రసాద్ ఫోన్ చేసి ప్లాంటేషన్లో చంద్రుగొండ మండలం బెండాలపాడు, ఎర్రబోడుకు చెందిన మడకం తుల మరియు పోడియం నంగాలు ప్లాంటేషన్ లో పశువులను మేపుతున్నారని, దానివల్ల మొక్కలు పాడవుతాయని, ఇకనుంచి వేరేచోటికి వెళ్లి మేపుకోండి అని చెప్పగా వారు తనతో గొడవ పడుతున్నారని, ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావుకు ఫోన్ చేసి సమాచారం అందించాడు . ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు పశువులను మేపుతున్న స్థలం వద్దకు చేరుకొని మడకం తుల ,పొడియం నంగాలు పశువులను ప్లాంటేషన్ లో మేపుతుండడం చూసి ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు ఇక్కడ పశువులను మేపితే మొక్కలు తొక్కుతాయని, మరియు నష్టం కలిగిస్తాయని మీరు ఇచ్చట నుండి తోలుకొని వేరేచోట మెపుకోవాలని నిందితులకు సూచించారు. అయినప్పటికీ నిందితులు ఇద్దరు పశువులను అలాగే మేపుతుండడంతో ఎఫ్అర్ఓ శ్రీనివాసరావు సెల్ఫోన్ లో ఫోటో తీయడానికి ప్రయత్నించగా గొత్తి కోయలు గొడవ ప్రారంభించారు. గొత్తి కోయలు అటవీ అధికారులతో గతంలో కూడా ఈ భూమిని తమ నుండి లాక్కున్నారని అంటూ దాడికి ప్రయత్నించారు. అటవీ అధికారులను చంపాలని ఉద్దేశంతో కర్రతో దాడి చేసి కొట్టడం ప్రారంభించారు. ఎఫ్ ఆర్ వో శ్రీనివాసరావుపై దాడి చేయడం గమనించిన స్థానికులు కొందరు వచ్చి ఆపడానికి ప్రయత్నించారు. వెంటనే నిందితులు మడకం తుల , పోడియం నంగాలు ఇద్దరు వెంటనే వారి వద్ద ఉన్న కత్తులతో దాడి చేసి ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావును తల వెనుక భాగంలో మరియు మెడపై నరికారు. గొత్తి కోయిల దాడితో తీవ్ర గాయాలపాలైన ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావును స్థానికులు తోటి అధికారులు కొత్తగూడెం లోని ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, వారు కారు పంపించారు. తీవ్ర గాయాల పాలైన శ్రీనివాసరావు ను వెంటనే కారులో చంద్రుగొండ పిహెచ్సికి తీసుకొని వెళ్ళగా ఫస్ట్ ఎయిడ్ చేసి మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో వైద్యులు పరీక్షించి మృతి చెందారని తెలియపరిచారు. ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాసరావు హత్యపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.విజయలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఏడు నెలల్లో విచారణ పూర్తి ...**

విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావును గొత్తి కోయలు దాడి చేసే హత్య చేయడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది . పోలీసులు వేగంగావిచారణ పూర్తిచేసి నిందితులపై కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు .ఈ కేసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం విచారణ ఏడు నెలల్లోనే పూర్తి చేయడం విశేషం. కోర్టులో 20 మంది విచారణ సాక్షులను విచారించిన అనంతరం గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ పిపి పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. కోర్టు లైసన్ ఆఫీసర్ బాబు కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎం రవి లు సహకరించారు.

## రైతుల దశాబ్దాల కల నేరవేర్చిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, ఆగస్టు 3(మనం న్యూస్):** పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ,శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాలువ పనులు ,స్టేజి -2 7ఖ కాలువ అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులు త్వరితగతిన ప్రారంభం కానున్నాయి. కూసుమంచి, లోక్యతండ, గంగబండ తండా, జుజ్జులరావుపేట పంచాయితీల పరిధిలో గల సుమారు 6 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ కాలువ పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ,దీనికి సంబంధించి భూములు కోల్పోయిన 13 మంది రైతులకు 1కోటి 66 లక్షల రూపాయలు వారి ఎకౌంట్లలో జమా చేసినట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు. గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ కాలువ పనులను ,ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ,హైకోర్టు నందు రైతుల పక్షాన ప్రత్యేక న్యాయవాదిని ఏర్పాటు చేసి ,భూములు కోల్పోయిన రైతులకు పూర్తి నష్టపరిహారాన్ని అందించే విధంగా కృషి చేశారు. దీంతో ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతుల కల నెరవేరనుంది.

## ఘనంగా నులి పురుగుల నివారణ దినోత్సవం



**కూసుమంచి ,ఆగస్టు 3 (మనం న్యూస్) :** కూసుమంచి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా టాబ్లెట్స్ వేయడం జరిగింది , ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా భోజనం చేసే ముందు, మరుగుదొడ్లను వాడిన తర్వాత చేతులను శుభ్రంగా కడగాలి అన్నారు. తరగతి గదులు సందర్శిస్తూ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ,అందరూ మంచిగా చదువుకోవాలి అని ఇంతకుముందు ఫలితాలు కంటే ఇప్పుడు అందరికీ 10/10 రావాలనికోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరశురాం, హాస్పటల్ డాక్టర్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ విజయం

### టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



**కూసుమంచి, ఆగస్టు 3 (మనం న్యూస్) :** కాంగ్రెస్ నాయకత్వం పోరాట ఫలితమే రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు అన్నారు. లక్ష రూపాయలు కాదు నాలుగు సంవత్సరాల వడ్డీ సహా నాలుగు సంవత్సరాల వడ్డీ మొత్తం కలిసి రుణమాఫీ చేయాలని రాయల డిమాండ్ చేశారు. అది కూడా వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, అతి త్వరలోనే మాఫీ చేసి, బ్యాంకులలో రుణమాఫీ జరిగినట్లయితే రైతులకు కొత్త రుణాలు ఇచ్చి, రైతులకు పెట్టుబడికి ఉపయోగపడుతుందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆసరా పెన్షన్ నాలుగువేలు చేయడం, గృహలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వారికి ఇంటికి మూడు లక్షలు అని, ఇదంతా కూడా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన విషయాలను ఆచరించడం హర్షణీయమన్నారు. దాన్ని అమలులో నిర్లక్ష్యం జరిగితే రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వీటిని అమలు చేస్తుందన్నారు. పాలేరు నియోజకవర్గంలో సుమరు మూడువేల మంది పెన్షన్ ఆగిపోయాయని, వెంటనే వాటిని కూడా పరిష్కరించాలని కోరారు.

## నులి పురుగుల నివారణతోనే విద్యార్థులకు జ్ఞాపకశక్తి.: ఎంపీపీ



**తిరుమలయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** తిరుమలయపాలెం: లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల వైద్యశాఖ అధికారులు పురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ నులిపురుగు నివారణ వల్ల విద్యార్థులు ఆరోగ్యవంతులు, జ్ఞాపకశక్తి పెరుగుతుందనీ,శరీరకంగా,మానసికంగా విద్యార్థులు దృఢంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, డాక్టర్ రామారావు, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు అంబేద్కర్, ఉపాధ్యాయులు, సిబ్బందులు, పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం మండలంలో సుబ్లేడ్ గ్రామంలో రైతు రుణమాఫీ సంబరాలు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం సొసైటీ అధ్యక్షులు ఖమ్మం డి సిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ బీడు భూములు నెర్రలు బారిన ఈ నేలలకు జనసత్వాలు తీసుకువచ్చిన మహా నాయకుడు రైతుల పాలిట దేవుడు సీఎం కేసీఆర్ అని వారు పేర్కొన్నారు. రాష్ట్రం వస్తేనే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ఉద్యమ సమయంలో చెప్పిన కేసీఆర్ రాష్ట్రము వచ్చిన తరువాత సాగునీటి ప్రాజెక్టు నిర్మించి రైతులకు సాగు నీరు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. కరువు పీడిత ప్రాంతమైన తిరుమలాయపాలెం మండలానికి సీతారామ ప్రాజెక్ట్ మరియు భక్త రామదాసు ప్రాజెక్టు మంజూరు చేసి భక్త రామదాసు ప్రాజెక్టును ఒక సంవత్సర కాలంలో పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించారని వారు గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన కెసిఆర్ మాట తప్పకుండా రుణమాఫీ చేశారని వారు వివరించారు. ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పినా రైతులు వినకుండా కేసీఆర్ వైపే ఉండాలని కోరారు రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు చంద్ర తండా గ్రామ సర్పంచ్ బోడమంచా నాయక్ జల్లేపల్లి సర్పంచ్ భాష బోయిన శైలజ టిఆర్ఎస్ నాయకులు పోతే పొంగు రామచంద్రు వెంకటేశ్వర్లు ఆర్మీ రవి రామడుగు సురేష్ గౌని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలి

### బిఎస్పి పాలేరు నియోజకవర్గ ఇన్ఛార్జి అల్లిక వెంకటేశ్వరరావు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** త్వరలో రానున్న అసెంబ్లీ ఎలక్షన్లో పాలేరు గడ్డపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జండా ఎగరవేయాలని అందుకు బీఎస్పీ కార్యకర్తలు సైనికులవలే పనిచేయాలని పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ డా.అల్లిక వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం తిరుమలాయ పాలెం మండలకేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో జరిగిన బహుజన్ వాలంటరీ సమావేశానికి అల్లిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజలే అధికంగా ఉన్నారని,అందరు ఏకమై బీఎస్పీ పార్టీని ఆదరించాలని అన్నారు. బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే బహుజనుల స్థితిగతులు మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు గడ్డపై నీలిరంగు జండా ఎగరవేయడం పక్కాని ధీమావ్యక్తం చేశారు.అందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డా.వీసీ వీరస్వామి,అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్, అసెంబ్లీ నాయకులు నల్లగట్టు శంకర్,మండల అధ్యక్షుడు హలావత్ బిక్కునాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కందాళ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ




**తిరుమలాయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కందాళ ఫౌండేషన్ ద్వారా పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న విద్యార్థులకు సుమారు 70 లక్షల వ్యయంతో 25వేల మంది విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసినట్లు ఎంఎల్ఏ కుమార్తె దీప్తి రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హస్నాబాద్ సుబ్లేడు రఘునాథపాలెం లక్ష్మీదేవి తండా మంగళ బండ తండా గ్రామాలలో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్ రెడ్డి ఎంతోమంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ ఆపదలో ఉన్న వారికి సొంత నిధులతో ఆదుకుంటూ వస్తున్నారని వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారని ఆమె అన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటే వారి జీవితాలు బాగుపడతాయనే ఉద్దేశంతో ఎంతోమంది విద్యార్థులను కందాల ఫౌండేషన్ ద్వారా కోచింగులు ఇప్పిచ్చారని ఇప్పుడు పిల్లలకు ప్లేట్లు గ్లాసులు ఇవ్వడం చాలా సంతోషాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు రామడుగు సురేష్ రావు, సర్పంచులు భాష బోయిన శైలజ, బోడ మంచ నాయక్, వాంకుడోత్ బిచ్చ నాయక్, ఆర్మీ రవి, విద్యా కమిటీ చైర్మన్ కామల్ల వీరయ్య, పోతే పొంగు రామచంద్ర, ఎంపీటీసీ నంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

### కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్



**నేలకొండపల్లి, ఆగస్టు 3(మనం న్యూస్) :** గీత కార్మికుల సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రతి గీత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నేలకొండపల్లి, చెరువుమాదారం గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు టిటిసిఎఫ్పి క్రింద ప్రమాద బీమా చెక్కులను ఆయన అందజేశారు. నేలకొండపల్లి గ్రామంలో హరి వీరస్వామి కుటుంబానికి 25 వేలు, చెరువుమాదారం గ్రామంలో గాయపడిన పగిడిపత్తి కనకయ్యకు 15 వేల రూపాయల ప్రమాద బీమా చెక్కులను ఆయన అందజేశారు. తొలుత నేలకొండపల్లిలో హరి వీరస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ, అమరగాని వెంకన్న, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, గాలి అంజయ్య, కాసాని నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, సత్యనారాయణ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయానికి కీలక పాత్ర బూత్ లెవెల్ ఏజెంట్‌లదే

## డిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్



**మధిర, ఆగస్టు 3(మనం న్యూస్):** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో మధిర,ఎర్రుపాలెం, బోనకల్ మండలాల స్థాయి బూత్ ఎన్ రోలర్స్ సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, మధిర నియోజకవర్గ ఎన్ రోలర్స్ ఇంచార్జ్ వడ్డే నారాయణ పాల్గొని బూత్ లెవెల్ ఇంచార్జ్, బూత్ లెవెల్ ఏజెంట్ లకు సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ ఎన్ రోలర్స్ ముఖ్యకీలకమని అన్నారు. ప్రతి బూత్ ఎన్ రోలర్ గ్రామంలో వికలాంగులు,వృద్దుల,పోస్టల్ బ్యాలెట్ల వివరాలు తయారు చేసి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి వివరించి ఓట్లు వేయించటం లో కీలకపాత్ర పోషించాలి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యం అని దానికి పునాది బూత్ ఎన్ రోలర్స్ అన్నారు ఈ మూడు నెలలు పూర్తి స్థాయిలో ప్రతి నాయకుడు,ఇంచార్జ్ లు,కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పని చెయ్యాలి అన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, ఎరుపాలెం మండలం బూత్ కమిటీ ఇంచార్జ్ పారుపల్లి విజయకుమార్ ,మధిర మండలం బూత్ కమిటీ ఇంచార్జ్ బండారు నరసింహారావు, బోనకల్ బూత్ కమిటల ఇంచార్జ్ మట్ట రవీంద్రారెడ్డి, మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, పీసీసీ మెంబెర్ శీలం ప్రతాప్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య మరియు మధిర మండలం, పట్టణ, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల ముఖ్య నాయకులు, బూత్ ఎన్రోలర్స్ పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు సీఎం కేసీఆర్: జడ్పీ చైర్మన్



**మధిర,ఆగస్ట్3(మనం న్యూస్):** రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అన్నారు జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు. గురువారం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతులకు రుణ మాఫీ ప్రకటించడం తో మధిర లో రైతులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. .ఈ సందర్బం గా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత రైతుల జీవితాలలో వెలుగులు నింపారు అని, రైతుల అత్మ హత్యలు ఆగిపోయాయి అని రైతు, బంధు రైతు బీమా రుణమాఫీ తో రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని గత ప్రభుత్వాల హాయం లో రైతుల రైతుల జీవితాలు ఎంత అయోమయం లో ఉండేవి ఆత్మహత్యలు, ఏరువులకోసం లైన్లో చెప్పులు, లాఠీ దెబ్బలు... ఇలా చెప్పుకుంటూ పోతే 75 సవత్సారాల పాలనలో జరగని న్యాయం రైతులకు కెసిఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా అన్నారు అని, ఇలాంటి రైతు పక్షపాత పార్టీకి ఇలాంటి చల్లని ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేంద్రం పైసలతో రాష్ట్రం పథకాలు

### --ప్రజలకు నిజాన్ని వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ
### --జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ



**కారేపల్లి, ఆగస్టు3 (మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న డబ్బులతో రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వంపై పసలేని విమర్శలు చేస్తోందని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ అన్నారు. గురువారం కారేపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దనసరి శ్రీను అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎటువంటి హామీలు ఇవ్వకపోయినా దేశంలోని అన్ని రాష్ట్రాలకు వర్తింపజేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పథకాల అమలులో తన వాటా అందజేస్తుందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి పథకంలో కేంద్ర వాటా ఉందని అయినా రాష్ట్ర ప్రభుత్వం విమర్శలు చేస్తూ ప్రజలను పక్కదో పట్టిస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలన్నీ ఇప్పటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం, సొంత జాగాలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం, ఇలాంటి అనేక కార్యక్రమాలను పక్కన పెట్టేసిందన్నారు. స్వరాష్ట్రంలో ప్రజలు బాగుపడతారని అన్ని వర్గాల వారు ఉద్యమంలో పాల్గొని రాష్ట్రాన్ని సాధిస్తే. తెలంగాణ రాష్ట్రంలో ఏ సమస్య పరిష్కారానికైనా ఉద్యమం చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఎండగట్టి ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు బిజెపిని ప్రత్యామ్నాయంగా చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ఈ విషయం స్పష్టం అవుతుందన్నారు. కాగా మండల ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి ప్రదీప్, మండల ఉపాధ్యక్షులుగా ఈసం భాస్కర్ ను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మేకల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా శ్యామ్ రాథోడ్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, సింగరేణి మండల ఇన్చార్జి కొవ్వూరి నాగేశ్వరరావు, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బిపి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి కల్లి రాంప్రసాద్, రాష్ట్ర గిరిజన మోర్చా కన్వీనర్ శ్రీను, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొదెం రామ్మూర్తి, భూక్యా సుజాత, నాయకులు మాన్సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దారుగా శేషగిరిరావు బాధ్యతల స్వీకరణ



**ఏన్కూరు, ఆగస్టు 3(మనం న్యూస్):** ఏన్కూరు మండల నూతన తహసీల్దారుగా సిహెచ్.శేషగిరిరావు నియమితులయ్యారు. తాజాగా ఉమ్మడి జిల్లాలో జరిగిన తహసీల్దారుల బదిలీల్లో భాగంగా ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. శేషగిరిరావు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ములకలపల్లి తహసీల్దారుగా పనిచేస్తూ బదిలీపై ఏన్కూరు వచ్చారు. కాగా రెండు నెలల క్రితమే ఏన్కూరు తహసీల్దారుగా వచ్చిన ఎండి.ముజాహిద్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీ అయ్యారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్



**మధిర,ఆగస్ట్3(మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనిధి కళాశాల నందు సైబర్ క్రైమ్ పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రైని ఐపీఎస్ అవినాష్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.దీనిలో భాగంగా సెల్ఫోన్ దొంగతనాలు, వ్యక్తిగత అకౌంట్ నుంచి డబ్బులు విత్ డ్రా ,1930 ప్రశ్నిస్తూ వారికి పూర్తి సమాచారం తెలియజేశారు. దీనివలన సోషల్ మీడియాలో జరిగే నేరాలను అడ్డుకట్ట అని తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, సమాజా పై అవగాహన కలిగించ వలసింది అని ట్రైని ఐపీఎస్ అవినాష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మిరియాల శ్యాంప్రసాద్, శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ, మరియు పోలీస్ శాఖ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## – రుణమాఫీ ప్రకటనపై హర్షం



**ఏన్కూరు, ఆగస్టు 3(మనం న్యూస్):** తెలంగాణ సీఎం కేసీఆర్ చిత్రపటానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఆదేశాల మేరకు సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటనపై హర్షం వ్యక్తం చేస్తూ క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రధాన కూడలిలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని, బిఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు, రైతుబంధు సమితి కన్వీనర్ మేడా ధర్మరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు, గార్లఒడ్డు ఆలయ చైర్మన్ భూక్య చందులాల్, మండల నాయకులు చీరాల నరసింహారావు, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, యూత్ అధ్యక్షుడు షేక్ బాజీ, భూక్య బాలాజీ, పట్టణ అధ్యక్షులు ఈవూరి సైదులు, గార్లఒడ్డు ఉపసర్పంచ్ పఠాన్ మజీద్ ఖాన్, చంటి, బ్రహ్మం, ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం



**మధిర,ఆగస్ట్3(మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని రాయపట్నం గ్రామంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని యుపిఎస్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు ఎం కస్తూరిబాయ్ ఆధ్వర్యంలో గ్రామఆరోగ్య సిబ్బంది మరియు పల్లె దవాఖాన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఐ ఐశ్వర్య సమక్షంలో విద్యార్థులకు నులిపురుగుల టాబ్లెట్స్ ఆల్బెండజోల్ అందజేశారు. ఈ సందర్భంగా హ్యాండ్ వాష్ కార్యక్రమం మరియు డివార్మింగ్ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్య కమిటీ చైర్మన్ , ఏఎన్ఎం సిహెచ్ విజయ్ కుమారి, ఆశా వర్కర్లు సిహెచ్ విజయలక్ష్మి , కె నానమ్మ పాల్గొన్నారు.

# సింగరేణి తహశీల్దారుగా సురేష్ కుమార్



**కారేపల్లి, ఆగస్టు3 (మనం న్యూస్):** సింగరేణి మండల నూతన తహశీల్దారుగా వంకాయల సురేష్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన తుమాటి శ్రీనివాసరావు బదిలీ కావడంతో. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్లో విధులు నిర్వహించిన సురేష్ కుమార్ సింగరేణి కు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కార్యాలయంకు వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

# ఇచ్చిన మాటను కట్టుబడి ఉండే వ్యక్తి సీఎం కేసీఆర్

## సత్తుపల్లిలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు

**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 3 (మనం న్యూస్):** 19 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రైతులకు ఆగస్టు నేటి నుంచి పున: ప్రారంభించి, సెప్టెంబర్ రెండో వారం కల్లా పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన ఆదేశాలు పట్ల హర్షిస్తూ సత్తుపల్లి పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద సత్తుపల్లి రూరల్, టౌన్ మండల రైతులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతు రుణమాఫీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్లెక్సీ కి పూలాభిషేకం, పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ద్రేశంలోనే ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనకు దీటుగా ఏ ప్రభుత్వం చేయడం లేదన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, వారి అడుగుజాడల్లో సత్తుపల్లిని అభివృద్ధి పథంలో నడుపుతున్న సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కి రానున్న ఎన్నికల్లో మరో మారు పట్టం కట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్



చల్లగుల్ల కృష్ణయ్య, ఎంపిపి దొడ్డ హైమవతి శంకరరావు, అత్మ ఛైర్మెన్ వనమా వాసు, మండల నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, అమరవరపు విజయనిర్మల, కంచర్ల నాగయ్య, నాగార్జున వెంకట చారి, నాగేశ్వరావు, మోరంపూడి ప్రభాకర్ గాయం రాంబాబు కోఆప్షన్ సభ్యులు అయుబ్ పాషా, కోడిమల్ల అప్పారావు, నాగు, మిద్దె శీను తదితులున్నారు.

# రైతు రుణ మాఫీ పట్ల రైతుల హర్షం

## సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర చిత్ర పటాలకు పాలాభిషేకం



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 3(మనం న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఆదేశాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరు పట్టణ. కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, యావత్ రైతాంగం పక్షాన కేసీఆర్ కి, ఎమ్మెల్యే సండ్ర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షపాతి, రైతు బాంధవుడు కేసీఆర్ అని, రైతుల పక్షాన పోరాడే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే సండ్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంన్వయ కమిటీ కన్వీనర్ లక్కినేనీ రఘు , సొసైటీ ఛైర్మన్ బోబోలు లక్ష్మణ్‌రావు, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,మండల సెక్రటరీ కొరకొప్పు ప్రసాద్, కాటమనెని వెంకటేశ్వర రావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటీ స్వరూపా రమేష్ ,మండల రైతులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో భారీగా వరి నాట్లు



**తల్లాడ, ఆగష్టు 3 (మనం న్యూస్):** తల్లాడ మండల పరిధిలో రైతులు భారీగా వరి నాట్లు వేస్తూ వ్యవసాయని ప్రారంభించారు. వాతావరణం అనుకూలించడంతో రైతులు వరి నాటు మమ్ములను చేసారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు జూలై నెలలో నాట్లు వేయడం ద్వారా దిగుబడి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు భారీగా నాటు వేస్తున్నారు వారం రోజుల్లో బాలపేట మండల పరిధిలో ఉన్న అన్ని పొలాల్లో పంటలు వేయడానికి రైతులు సన్నద్ధమయ్యారు.

# అబద్ధపు హామీలతో మోసం చేస్తున్న కేసీఆర్

## డిసిసిబి చైర్మన్ మాజీ ఛైర్మన్ మువ్వా, కొండూరి సుధాకర్

**సత్తుపల్లి ఆగస్టు 3(మనం న్యూస్) :** అబద్ధపు హామీలతో రైతులను కేసీఆర్ మోసం చేస్తున్నాడని, బీఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేయాలని. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు. కల్పనతో పాటు నిరుద్యోగ భృతి అందించాలని అన్నారు మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంలో సిద్ధారం రోడ్ లో క్యాంపు కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో మేనిఫెస్టోను గాలికి వదిలి మళ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం అబద్ధపు హామీలు తో రైతులను మభ్య పెడుతుందన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు నాణ్యమైన విత్తనాలు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందించి. ఐదేళ్ల కాలంలో రైతులు వరకు బ్యాంకులకు చెల్లించిన వడ్డీ 50, వేలు, రుణమాఫీ లక్ష రూపాయలు 1,50,000 ఆగస్టు 14 వ తారీకు కంటే ముందే రైతులు ఎకౌంట్లో జమ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు, రాష్ట్రంలో వరదలు వచ్చి అపార నష్టం ఏర్పడితే ముఖ్యమంత్రి ఎన్నికల కోసం మహారాష్ట్ర వెళ్లడం రాష్ట్ర ప్రజల పైన ఆయనకున్న చిత్తశుద్ధి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు, అక్టోబర్ సెప్టెంబర్



నెలలో మద్యం టెండర్లు పిలవాల్సి ఉండగా ఆగస్టు నెలలో మద్యం టెండర్లు పిలవటం తెలంగాణ రాష్ట్ర దినస్థితికి అర్థం పడుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి నెట్టింది కేసీఆర్ ప్రభుత్వమేనన దుయ్యబట్టారు. రైతులకు సబ్సిడీ కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు కొత్త పథకాల పేరుతో మభ్యపెడుతూ మోసం చేస్తున్న కెసిఆర్ ను గద్ద దించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి గణేష్, సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, ఇరపా కృష్ణారావు, బెనర్జీ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు వ్యాఖ్య



**తల్లాడ, జూలై 03,( మనం న్యూస్) :** తల్లాడ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనది తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాల నందు ఈ కార్యక్రమమును ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ, వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రత₹ మరియు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. భోజనానికి ముందు ,భోజనం చేసిన తర్వాత చేతులను శుభ్రంగా సుబ్బు నీటితో కడుక్కోవాలని, మూత్రశాలలకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని,చేతి గోళ్లు ను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని తెలియజేశారు. 8010 మంది కి నులిపురుగుల మాత్రలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి,వైద్య అధికారులు డాక్టర్ రత్న మనోహర్ ,అల్తాఫ్, ఎంఈఓ దామోదర ప్రసాద్ హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య మరియు పల్లె దవాఖాన వైద్యులు,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిఓ అందుకున్న ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట, ఆగష్టు 3(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట నియోజక వర్గం ఏర్పాటు ఎండ్లు గడిచినప్పటికి నియోజకవర్గం లో ఉండాల్సిన వసతులు కార్యాలయాలు లేవు. 2018 ఎన్నికలో గెలిచిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సహాయ సహకారాలతో నియోజక వర్గంలో ఒకొక్కటిగా ఏర్పాటు చేస్తూ...అభివృద్ధి చేసుకుంటూ వెళ్తున్నారు.. అందులో బాగంగా ఇంతకుముందు సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయించగ.నేడు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదగా జిఓ అందుకున్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలియజేశారు

# తల్లిపాల వారోత్సవాలలో పాల్గొన్న ఎంపీపీ

**అశ్వారావుపేట టౌన్ ఆగష్టు 03 (మనం న్యూస్) :** పేరాయిగూడెం గ్రామపంచాయతీ గాంధీ నగర్ (ఫైర్ కాలనీ) లోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఐదుగురు గర్భిణీలకు ఐసీడీఎస్ అధికారులు నిర్వహించిన సీమంత వేడుకలకు ఎంపిపి ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీలను ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాలింతలకు, గర్భిణీలకు ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తుందని, బిడ్డ ఎదుగుదలకి కావలసిన ఆహార పదార్థాలను చిరు ధాన్యాలతో చేసే ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు. అనంతరం ప్రపంచ తల్లీ పాల వారోత్సవాల ర్యాలీ నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నార్లపాటి.సుమతి, అంగన్వాడీ సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# మన ఊరు మనబడి కార్యక్రమాలను పరిశీలించిన జడ్పీటిసి పైడి



**దమ్మపేట, ఆగష్టు 3(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పట్వారి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అలానే ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం 100% పూర్తయిన సందర్భంగా పనులను పరిశీలించి అసెంబ్లీ సమావేశాల అనంతరం ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు తో ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని దమ్మపేట జడ్పీటిసి గౌరవనీయులు శ్రీ పైడి వెంకటేశ్వరావు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్ కొయ్యల అచ్యుత్ రావు, రాయల నాగేశ్వరావు, ప్రభాకర్ ఎంఈఓ కీసరి లక్ష్మి ఐబి అధికారి కుమార్ హెచ్ఎం జగపతి మెచ్చువెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 3 (మనంప్రతినిధి):** ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను కొత్తగూడెం అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ ఏపూరి బాబురావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, న్యాయవాదులు, జనపరెడ్డి గోపికృష్ణ ,కే నాగేశ్వరరావు, నల్లమల ప్రతిభ లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆళ్లపల్లి, ఆగష్టు 3 (మనం న్యూస్):** ఇల్లందు నుండి మామ కన్ను సబ్స్టేషన్ వరకు 33 కెవి లైన్ మరమ్మత్తులు చేపడుతున్నందున 04- 08-2023 న ఉమ్మడి గుండాల ఆళ్లపల్లి మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ అధికారి ఏఈ రమేష్ శుక్రవారం తెలిపారు.

## గుర్రాల చెరువు గ్రామంలో అగ్ని ప్రమాదం



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 03 (మనం న్యూస్)** : అశ్వారావుపేట మండలం గుర్రాల చెరువు గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగినది. ఈ ప్రమాదంలో సంకుల సత్యనారాయణ ఇల్లు విద్యుత్ ప్రమాదం వల్ల ఇల్లు పూర్తిగా కాలిపోయింది. సంకుల సత్యనారాయణ మాట్లాడుతూ నేను యధావిధిగా నా గొర్రెల కాపుకు వెళ్లాను. నా భార్య కూడా కూలి పనికి వెళ్ళింది మధ్యాహ్నం సమయంలో మంటలు వస్తున్నాయని. గ్రామస్తులు ఫోన్ చేయగా నేను వచ్చేలోపే ఇల్లు పూర్తిగా కాలిపోయిందని సంకుల సత్యనారాయణ అన్నాడు. సుమారు రెండు లక్షల ఆస్తి నష్టం ఉంటుందని తెలిపారు. మేము కూలి పని చేసుకుంటే తప్ప పూట గడవని పరిస్థితిని ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాడు

## వరద ప్రాంతాలను సందర్శించిన టిడిపి నాయకులు..



**కరకగూడెం, ఆగస్టు 3 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలో నియోజకవర్గ నాయకులు చందా మధు ఆధ్వర్యంలో మహబూబాద్ టిడిపి ఇన్చార్జి మాధవి లత టిడిపి నాయకులు వరద ముంపు ప్రాంతాని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద వాగుపై నిర్మించినటువంటి వంతెన కోతకు గురి అయినది. దీనివలన రెండు గ్రామ పంచాయతీల రాకపోకలు స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ వాళ్ కట్టకపోవడం వలన రైతుల పొలాలు కోతకు గురి అవుతున్నాయి అన్నారు.ఈ ప్రాంతంలో ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజన సౌకర్యానికి నిత్యవసర సరుకులు తీసుకురావడం ఇబ్బందికరంగా మారింది. వ్యవసాయ సీజన్ కాబట్టి రైతులకు ఎరువులు



తీసుకొచ్చుకోవాలన్న తీసుకురానటువంటి పరిస్థితి ఇప్పటికీ పది రోజులు దాటుతున్న కూడా ఈ సమస్య మీద కనీసం పట్టించుకోనటువంటి ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే కాంతారావు అని ఆయన అన్నారు.ఎవరికి ఏ ఆపదొచ్చిన నేనున్నా మీరు అధైర్య పడొద్దు అని చెప్పి ఇప్పటికీ సమస్యల గురించి పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం .ఇప్పటికైనా ఈ సమస్యపై స్పందించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తూ ఉన్నాం వారు అన్నారు.ఈ ప్రాంతాన్ని సందర్శించిన వారిలో సుబ్బారెడ్డి ,పార్లమెంట్ రైతు అధ్యక్షులు కూచిపూడి బాబు తెలుగుదేశం నాయకులు పసునూరి కృష్ణ ,మేదరమెట్ల శ్రీనివాసరావు , ,ధర్మరాజుల శంకర్ ,పురిటి విజయలక్ష్మి టిఎన్టియుసి కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రాసిక్యూషన్ అధికారులను అభినందించిన ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 3 (మనంప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంచలనంగా నమోదైన చండ్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి చలమల శ్రీనివాసరావు హత్య కేసులో నిందితులకు త్వరితగతిన శిక్ష పడే విధంగా కృషిచేసిన సీఐ వసంత్ కుమార్ మరియు పోలీస్ బృందం, ప్రాసిక్యూషన్ వారిని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి అభినందించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివరాలను వెల్లడించారు.గత సంవత్సరం నవంబర్ 22వ తేదీన చండ్రుగొండ మండలం,ఎఱ్ఱబొడు గుత్తికోయ గ్రామ శివార్లలో విధులలో ఉన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావును విచక్షణా రహితంగా నరికి చంపిన ఇద్దరు నిందితులకు ఈ రోజు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ శ్రీ పాటిల్ వసంత్ గారు జీవిత ఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానాను విధిస్తూ తీర్పును వెలువరించారని ఎస్పీ తెలిపారు. నిందితులపై చండ్రుగొండ పోలీస్ స్టేషన్లో క్రైం నంబర్ 165/22,యు/ఎస్ 302,353,332 రెడ్ విత్ 34 ఐపిసి సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనాత్మకమైన ఈ కేసులోని నిందితులు మడకం తులా మరియు పోడియం నంగాలను పోలీసులు వెంటనే అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందని తెలిపారు.హత్య చేసిన ఇద్దరు నిందితులకు త్వరితగతిన శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బాగా కృషి చేశారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి అన్నారు.నేరం చేసిన వారికి చట్టపరంగా ఖచ్చితంగా శిక్ష పడుతుందని తెలియజేసారు. నిందితులకు ఇద్దరికీ శిక్ష పడేవిధంగా కృషిచేసిన విచారణాధికారి ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణ,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ రవి,లైజన్ ఆఫీసర్ వీరబాబులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విచారణాధికారిగా పనిచేసిన అప్పటి జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ ప్రస్తుతం మధిర సిఐ గా పనిచేస్తున్నారు.

## ఇల్లందు బుగ్గవాగు కు మహర్దశ

### 9 కోట్ల రూపాయలతో సుందరీకరణ

### ఎస్ఇ, ఇఇతో కలిసి బుగ్గ వాగు ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్





**ఇల్లందు, ఆగస్టు 03 (మనం న్యూస్):** ఎంఎల్ఏ బానోత్ హరిప్రియ నాయక్ కృషితో ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతో 9 కోట్ల రూపాయలతో బుగ్గ వాగు చుట్టూ వాల్స్ నిర్మించేందుకు సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ నరసింహారెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ తో కలిసి చైర్మన్ బుగ్గవాగును పరిశీలించారు. ఎన్నో దశాబ్దాల ఇల్లందు పట్టణ ప్రజల కల బుగ్గ వాగు ప్రక్షాళన కార్యరూపం దాల్చినందుకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ గా చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లందు పట్టణాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు తమ పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేసిందని తెలిపారు. ఇల్లందు పట్టణ ప్రజల గుండెల్లో నిలిచిపోయే విధంగా ప్రజల అవసరాలు అనుగుణంగా మా పాలకవర్గం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ కుమార్ స్వామి, డి ఈ నవీన్, ఏ ఈ శంకర్ , ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు...

## అధైర్య పడకండి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది..

### పోలే బోయిన శ్రీవాణి



**గుండాల, ఆగస్టు 3(మనం న్యూస్):** వరద బాధితులు ఎవరు కూడా ఆ ధైర్య పడాల్సిన అవసరం లేదని పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు (కొర్నిబెల్లి )సర్పంచ్ పోలే బోయిన శ్రీవాణి అన్నారు. గురువారం సాయనపల్లి , ముత్తాపురం, నర్సాపురం, గుండాల వరద బాధితుల ఇళ్లల్లోకి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులు చెప్పే తీరని చూస్తే కళ్ళల్లో నుంచి నీళ్లు వచ్చాయని అన్నారు. అనంతరం సాయనపల్లిలో వరద బాధితులు 16 మందికి అన్ని రకాల నిత్యవసర వస్తువులు అందజేశారు. అనంతరం గుండాలలో నలుగురు, నర్సాపురంలో 12 మంది, ముత్తాపురంలో 49 మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..టిఆర్ఎస్ సర్కార్ ప్రజలు వరద లో సర్వం కోల్పోయి అల్లాడుతుంటే కనీసం వారి సమస్యలు అడగకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటివరకు వరద బాధితులకు దాతలు ఆదుకున్నది తప్ప ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందించలేదని మండిపడ్డారు .నర్సాపురంలో..గుండాల మండలం నర్సాపురం గ్రామంలో 16 మంది వరద బాధితులకు అదే గ్రామానికి చెందిన సనప సత్యం ఫ్యామిలీ అందరికీ సరిపడా బట్టలు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సత్యం గిరిజన బెటాలియంలో సత్తుపల్లిలో ఉద్యోగం చేస్తున్నాడు. తన గ్రామం వరదకు గురై చాలామంది నిరుపేదలు ఇబ్బంది పడుతున్నారని ఈ చిన్న సాయం చేశామన్నారు.



## నులిపురుగు నివారణ మందులు పంపిణీ

**ఆళ్లపల్లి, జులై 3 (మనం న్యూస్):** మండల పరిధిలోని అనంతగు ఆశ్రమ బాలికల పాఠశాలలో, ఆళ్లపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ వైద్యాధికారి రేవంత్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి నులి పురుగుల నిర్మూలన టాబ్లెట్స్ వల్ల పిల్లలలో జీర్ణ వ్యవస్థ మెరుగు పడుతుందని, కడుపు నొప్పి లాంటి సమస్య రాకుండా ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి, రమాదేవి, ఏఎన్ఎం సుగుణ, ఆశా వర్కర్ సీతాదేవి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

# పాలాభిషేకం కార్యక్రమానికి హాజరైన జడ్పీటిసి



**బూర్గంపహాడ్ ఆగస్టు 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ రైతు వేదిక, మొరంపల్లి బంజర రైతు వేదికలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు, ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల జడ్పీటిసి కామారెడ్డి శ్రీలత హాజరై కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి , సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, యువజన అధ్యక్షులు, మండల నాయకులు, మండల ఎస్.సి., బి.సి., మైనారిటీ సేల్ అధ్యక్షులు, రైతులు, మహిళ రైతులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

# చర్ల నూతన సిఐగా బూర రాజగోపాల్



**చర్ల ఆగస్టు 3 (మనం న్యూస్) :** చర్ల పోలీస్ స్టేషన్ కు నూతన సిఐగా బూర రాజగోపాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చర్ల స్టేషన్ నుంచి బదిలీపై వెళ్తున్న సిఐ అశోక్ ను నూతన సిఐ రాజగోపాల్ తన సిబ్బందితో కలిసి సన్మానించారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్ లో సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పోలీస్ యంత్రాంగం నిర్విరామంగా కృషి చేస్తుందని పోలీసులకు ప్రజలు పాత్రికేయులు సహకరించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని చర్ల మండలంలో క్రైమ్ రేట్ తగ్గించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.చర్ల మండలం పై మంచిపట్టున అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిఐ రాజగోపాల్ గతంలో చర్ల పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్గా పని చేసినప్పుడు మావోయిస్టు కార్యకలాపాలను నిరోధించడంలో శాంతిభద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో పై అధికారుల ప్రజల మన్ననలను పొందారు. ఈ ప్రెస్ మీట్ లో చర్ల సబ్ ఇన్స్పెక్టర్లు వెంకటప్పయ్య టీవీవీ సూరి చంద్రశేఖర్ చర్ల మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఏం తినేటట్లు లేదు ఏం కొనేటట్లు లేదు..



**బూర్గంపహాడ్ ఆగస్టు 3 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలా అంతట ఓ పక్క భారీ వర్షాలు వరదలు మరోపక్క ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇటు చూస్తే నిత్యవసరం వస్తువుల పెరిగిన ధరలు చూస్తుంటే కొనబోతే కొరివి అమ్మబోతే అడవి అన్నట్టుగా ఉన్నదని జనసేన పార్టీ నాయకులు కోడె బోయిన రవి పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు సామాన్య ప్రజలు ఏది కొనాలన్నా ఏది తినాలన్నా భారంగా మారింది పేదోడు మూడు పూటలు తిండి తినలేని పరిస్థితి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసరం వస్తువులు కొనలేని పరిస్థితి ఇదేనా బంగారు తెలంగాణ సామాన్యుడికి ఏది అందుబాటు లేకుండా పోయినది ధరలు అదుపు చేసే నాదుడే కరువైన పరిస్థితి ఇప్పటికైనా ప్రభుత్వాా కళ్ళు తెరిచి నిత్యవసరం వస్తువుల ధరలు సామాన్యునికి అందుబాటులో ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆర్థిక సహాయం అందించిన..
# డాక్టర్ చందా సంతోష్ కుమార్.



**.కరకగూడెం ఆగస్టు 3(మనం న్యూస్):** కరకగూడెం మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కొమరం కన్నయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఆధ్వర్యంలో దశదిన కర్మలకు నిమిత్తం 25 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం అందించిన పినపాక నియోజకవర్గం టిపిసిసి సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకట రత్నమ్మ, మండల నాయకులు ఎర్ర సురేష్, చెన్నూరి రవీందర్, గోగు కిరణ్ కుమార్, కొండ గొర్ల సమ్మయ్య, సతీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**చర్ల ఆగస్టు 3 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు 19 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ చర్ల మండల కార్యాలయంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు రేగ కాంతారావు, మాజీ ఎమ్మెల్సీ భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జి బాలసాని లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు మండల అద్యక్షులు సోయం రాజారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీని పునఃప్రారంభించిన రైతు బాంధవుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని రైతులపై తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇంతటి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు.19,000 కోట్ల రూపాయల రుణమాఫీతో 31 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని రైతే రాజు అనే మాటకు కట్టుబడి మాట తప్పకుండ రుణ మాఫీ చేయడం రైతులకు గొప్ప వరం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు కుమార్ రాజా ,చర్ల రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు, రైతు బంధు సమితి క్లస్టర్ తోటపల్లి మాధవరావు, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ఉపాధ్యక్షులు పోలిన లంకరాజు, అయినవోలు పవన్, బిసి సెల్ అధ్యక్షుడు దొడ్డి సూరిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమల్ల వరప్రసాద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, మాజీ ఎంపీటీసీ ఆలం ఈశ్వర్,ఆర్ కొత్తగూడెం మాజీ సర్పంచ్ తుర్రం రవి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, తడికల లాలయ్య,గోర్ల రాజబాబు, ఏనుటి జనార్దన్, బీర జయమ్మ, గోరింట్ల వెంకటేశ్వరరావు, తోటమల్ల రవి, కొంబత్తిని రాము, నిరంజన్, మేడబత్తిని గోవర్ధన్, తడికల బుల్లేబ్బాయి,అంబోజి సతిష్, తడికల చంద్రశేఖర్, వీరభద్రం, రావుల సతిష్,గంపల రమేష్, తోటమల్ల వెంకటేశ్వర్లు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన పిఆర్‌సిని వెంటనే ఏర్పాటు చేయాలి
## మధ్యంతర భృతిని ప్రకటించాలి.
## టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్



**మణుగూరు ఆగస్టు 3 (మనం న్యూస్) :** మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఎడ్యుకేషన్ నందు ఉపాధ్యాయులకు జరుగుచున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రెండవ పిఆర్సిని తక్షణమే ఏర్పాటు చేసి మధ్యంతర మృతిని ప్రకటించాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను తక్షణమే చేపట్టాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ను ప్రవేశపెట్టాలని, పండిట్ పీఈటి పోస్టుల అప్లికేషన్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయుచున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏహెచ్ ఆర్ ఏ . పెంపుదల చేయాలని, ఈ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వృత్యాంతర శిక్షణలో మెలకువలు నాణ్యమైన విద్య బోధనలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బి వెంకన్న, తోట విజయలక్ష్మి, కోశాధికారి మేరెడ్డి ఇంద్రసేనారెడ్డి, ఆడిట్ సభ్యులు కట్టా రాజ్ కుమార్, సీనియర్ నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, శిక్షణ కేంద్ర కోర్సు డైరెక్టర్ ఎంఈఓ వీరస్వామి, రిసోర్స్ పర్సన్స్ రవికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దమ్మున్న సిఎం కేసీఆర్
## వ్యవసాయ మార్కెట్ కమిటీ
## చైర్మన్ పొడియం ముత్యాలమ్మ




**బూర్గంపహాడ్ ఆగస్టు 3 (మనం న్యూస్)** దమ్మున్న సిఎం కేసీఆర్ అని బూర్గంపహాడ్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న రైతులు అందరికీ 19 వేల కోట్ల రూపాయలతో రైతులకు రుణమాఫీ చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకి రైతుబంధు, చనిపోయిన రైతులకు రైతు బీమా ఐదు లక్షలు, ఇప్పుడు పూర్తి రుణమాఫీ, ఏ ప్రభుత్వం చేయని విధంగా 24 గంటలు ఉచిత కరెంటు,గిరిజనులకు పోడు భూములు వ్యవసాయం కోసం పోడు పట్టాలు ఇచ్చి, ఇలా అనేక రకాలుగా రైతులని ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అని రైతులు తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




# ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**బూర్గంపహాడ్ ఆగస్టు 3 (మనం న్యూస్) :** మండలంలోని తాల్లగొమ్మురు రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ బూర్గంపాడు మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్లు సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు , టౌన్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ రైతులకు చేస్తున్న సంక్షేమ పథకాలకు రైతులందరూ రుణపడి ఉండాలని మళ్లీ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని తిరిగి తెచ్చుకోవాలని కోరారు.

# భూమిపై రగడ

## సరిగా వ్యవహరించని రెవెన్యూ శాఖ




**కారేపల్లి రూరల్, ఆగస్టు3 (మనం న్యూస్)ః** ప్రభుత్వం మాకు నక్సలైట్ పునరావాసం కింద భూమిని ఇచ్చిందంటూ అలెం కృష్ణ, తాతల వద్ద నుంచి మేమే పొజిషన్లో ఉంటూ ప్రస్తుతం సైతం సేద్యం చేసుకుంటున్నామంటూ మరికొందరు చెబుతూ ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునే వరకు వెళ్లిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. వ్యవసాయ భూముల విషయంలో రెవెన్యూ శాఖ సరైన రీతిలో వ్యవహరించకపోవడంతో సదరు వ్యవసాయ భూమి మాభూమి అంటే మాభూమి అంటూ కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులుగా మారి మండల పరిధిలోని కమలాపురం గ్రామంలోని వ్యవసాయ భూమిలో ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగి కేసులు పెట్టుకునే వరకు వెళ్లింది. దీనికి సంబంధించిన వివరాలు ఆయా భూమికి సంబంధించిన వారు తెలిపిన ప్రకారం..

మండల పరిధిలోని పేరుపల్లి గ్రామానికి చెందిన అలెం కృష్ణ, గలిగ కోటయ్య గతంలో మాజీ నక్సలైట్లకు కల్పించే పునరావాస జీవనోపాధి కింద మండల పరిధిలోని కమలాపురం గ్రామపంచాయతీలో 147/7,147 /8 సర్వే నెంబర్ కు సంబంధించి న భూమి యందు తనకు 2003వ సంవత్సరంలో పునరావాస కల్పనలో గలిగ కోటయ్య, అలెం కృష్ణ లతో పాటు మరొకరికి ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ భూమి మాది అని సేద్యం చేసుకునేందుకు భూమి వద్దకు అలెం కృష్ణ, గలిగ కోటయ్య కుమారుడు రాకేష్ లు ట్రాక్టర్ తీసుకువచ్చి చేను దున్నేందుకు రాగా ప్రస్తుతం చేను సేద్యం చేసుకుంటున్న అదే గ్రామానికి చెందిన చాగంటి వెంకటేశ్వర్లు, రామయ్య, కృష్ణయ్య, మన్మధరావులు చేను దగ్గరకు వచ్చి ఇది మాభూమి అని సుమారు 1960 సంవత్సరాల నుండి మా తాతలు సేద్యం చేసుకుంటున్నామని, ప్రస్తుతం భూమిపైన మేమే ఉన్నామని వాపోయారు. దీంతో అలెం కృష్ణ మేము కేవలం 10 సంవత్సరాలు లీజుకు మాత్రమే ఇచ్చామని పేర్కొన్నారు. కాగా ఇదే సర్వే నెంబర్లు తనకు భూమి సైతం ఉందని కమలాపురానికి చెందిన గూగులోత్ శ్రీను అడగగా అక్కడ కొంత వాగ్వాదానికి తెరలేచింది. ఈ సమస్యపై అక్కడికి చేరుకున్న హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులకు గూగుల్ త్ శ్రీనుకు మధ్య కొంత వాగ్వాదం జరిగింది. అక్కడే ఉన్న గ్రామస్తులు కలగజేసుకోవడంతో వాగ్వాదం సద్దుమణిగింది. మండల రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభించనుందని గ్రామపంచాయతీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కేసీఆర్ నామస్మరణంతో మారుమ్రోగిన సదాశివునిపాలెం గ్రామం

## కేసీఆర్ ప్లెక్సీకి పాలాభిషేకం, పుష్పాభిషేకం



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 3 ( మనం న్యూస్ ) :** సదాశివునిపాలెం గ్రామంలో రైతువేదిక వద్ద గ్రామ రైతాంగం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. రైతు బాంధవుడు కేసీఆర్ జయహో కేసీఆర్ అంటూ హర్షిస్తూ నినాదాలు పలికారు. రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడిన సిఎం కేసీఆర్ అంటూ,రైతులకు అందిచాల్సిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ సాగునీరు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్దితో అమలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం వెంటే అంటూ నినదిస్తూ కేసిఆర్ ప్రభుత్వానికి వెళ్లవేళలా తోడు ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మందపాటి సూర్యప్రకాశ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ తుంబూరు సరస్వతి – దామోదర్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ కాల్నేని వెంకటేశ్వరరావు , మాజీ ఎంపీటీసీ పర్సా కృష్ణ ,తుంబూరు ప్రతాపరెడ్డి ,తుంబూరు సామ్రాజ్యం మందపాటి రంగారెడ్డి , మందపాటి ఉమామహేశ్వర్ రెడ్డి, జంగం కృష్ణ , నాగేంద్ర , కర్నాటి భద్రం , రెడ్ల రాము , సాకి వెంకయ్య , గద్దల వెంకటేష్, లక్ష్మారెడ్డి , భీమాసింగ్ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, రైతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రుణమాఫీ ప్రకటన పట్ల రైతుల హర్షం

## --కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**కారేపల్లి రూరల్, ఆగస్టు3 (మనం న్యూస్) ః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు లోని రైతులందరికి లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని ప్రకటించడం పట్ల మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కారేపల్లి మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ కార్యాలయం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్ద బోయిన విమాశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలు తెలిసిన నాయకుడిని అందుకోసమే స్వాతంత్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు యావత్ భారత దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. కెసిఆర్ తీసుకున్న ప్రతి చర్యకు ప్రతిపక్షాల వద్ద సమాధానం లేక పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస రావు, మండల రైతుబంధు కన్వీనర్ ఈశాల నాగేశ్వరరావు, సర్పంచ్ బాణోత్ కుమార్, కురసం సత్యనారాయణ, బాణోత్ మారు సక్ర, సొసైటీ డైరెక్టర్ లు మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, కో ఆప్షన్ ఎండి హనీఫ్, మండల మహిళ అధ్యక్షురాలు బాణోత్ పద్మావతి, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, నాయకులు అడపా పుల్లారావు, సుడిగాలి బిక్షమయ్య్యా, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, యూత్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, షేక్ శంషుద్దీన్, మండల యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హారు, ఉపసర్పంచ్ లు మణికొండ నాగేశ్వరరావు, భూక్య చాందిని, షాదిఖాన చైర్మన్ షేక్ షఫీ, నాయకులు నాగండ్ల సీతయ్య, షేక్ సంసుద్దీన్, తొగరు రమేష్, బాణోత్ వీరన్న(చక్రం), చెవుల చందు, కల్తీ అరుణ్ కుమార్, మౌలాలి, బన్సీలాల్, తొగరు శ్రీను, అదేర్ల రామారావు, సయ్యద్ అజ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



**ఏన్కూరు, ఆగస్టు 3(మనం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు గురువారం తెలుగు సబ్జెక్ట్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులు తెలుగులో స్పష్టంగా చదవడం, రాయడం వంటి అంశాలను చాలా సులువుగా నేర్చుకునే విధంగా ఈ తరగతుల్లో ఉపాధ్యాయులకు శిక్షణను కల్పించారు. ఈ శిక్షణలో ఏఎంఓ రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు అన్ని విధాల అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను తెలుగులో విద్యార్థులు ధారాళంగా చదవడం, రాయడం వంటి అంశాలను నేర్పే విధంగా తయారు అవ్వాలని తెలియజేశారు. అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి జయరాజు మాట్లాడుతూ తెలుగు, గణితం, ఆంగ్లం రెండు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మండలంలోని ఉపాధ్యాయులు ఈ అంశాలలో క్షుణ్ణంగా నేర్చుకొని విద్యార్థులకు సులువైన పద్ధతిలో నేర్పే విధంగా చూడాలన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, గణితం ,ఆంగ్లం వంటి అంశాలను స్పష్టంగా చదవడం రాయడం నేర్చుకునే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తయారు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శైలా, ఆర్పీలు రాము, గోపి, సిఆర్పిలు లచ్చిరాం, శివాజీ, సుమన్, గిరి, పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ సభ్యులు చింతల రాధాకృష్ణ కు నివాళి

**ఎర్రుపాలెం, ఆగస్టు 3 ( మనం న్యూస్):** సిపిఎం సీనియర్ సభ్యులు చింతాల రామకృష్ణ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. రాధాకృష్ణ మరణ వార్త తెలియగానే సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య రాధాకృష్ణ దేహాన్ని సందర్శించి సిపిఎం పార్టీ జండాను కప్పి ఘనమైన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్వెల వీరాంజనేయులు, దేవరకొండ రామకృష్ణ, దూదిగం బసవయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జయహో అంటూ నినదించిన గంగారం



**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 3 (మనం న్యూస్)** :రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని పున: ప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో రైతాంగం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు చేశారు. రైతు బందవుడు కేసీఆర్ జైహో అంటూ హర్షిస్తూ నినాదాలు పలికారు. రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడిన సిఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, గ్రామ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాదిరాజు వాసుదేవరావు , గంగారం కోపరేటివ్ డైరెక్టర్ రాచమళ్ళ కృష్ణ మూర్తి ,మండల బి . సి అద్యక్షులు గాయం రాంబాబు ,మాజీ జడ్పీటీసీ కోటమర్తి సుజాత రావు , తాపీ యూనియన్ అద్యక్షులు కంచి శ్రీను , కొండపల్లి పల్గుణుడు , గ్రామ రైతులు బత్తుల నాగేశ్వరరావు, హోటల్ బాబు , దేవళ్ల వెంకటేశ్వర రావు ,రాఘవులు , దేవళ్ల కుటుంబ రావు ,ఆనందం వ్యఖ్యాత పరిచారు . జై సండ్ర జై జై సండ్ర... సండ్ర వెంకట వీరయ్య నాయకత్వం వర్దిల్లాలి అని గంగారం రైతులు, నాయకులు నినాదాలు పలికారు

# మానవత్వం చాటుకున్న సెయింట్ మైఖేల్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్



**కల్లూరు టౌన్, ఆగస్ట్ 3(మనం న్యూస్):** కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న శాంతి నగర్ కు చెందిన మాతిపోగు రవి కి ఇటీవల రెండు కిడ్నీలు పాడై పోయాయి.ఈ విషయం తెలుసుకునీ చలించిన సెంట్ మైఖేల్ స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, తన స్టాప్ ఉపాధ్యాయులతో కలిసి రవి గృహాన్ని సందర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలను అందించారు. తమకు సహాయం చేసిన కిరణ్ కుమార్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . పేద కుటుంబం కావడంతో ఇంకా ఎవరైనా దాతలు ఆదుకోవాలని కోరారు.



# బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్

**ఎర్రుపాలెం, ఆగస్టు 3 ( మనం న్యూస్):** ఎర్రుపాలెం తహశీల్దార్ గా నూతన బాధ్యతలను ఉషా శారద గురువారం చేపట్టారు. నూతన బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఉషా శారదకు రెవిన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల పరిషత్‌లో ప్రత్యేక సమావేశం



**తిరుమలాయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం సంభవించిన భారీ వర్షం కారణంగా వరదల వల్ల నష్టపోయిన పంటలను అంచనా వేయాలనీ, వర్షాకాలం సంభవిస్తున్న వేళ గ్రామాల్లో పరిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలని, అంటురోగాలు సీజన్ వ్యాధులపై వైద్య శాఖ అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించాలనీ సూచించారు. కంటి కలక వ్యాధిపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, ఎంపీటీసీ జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల అంబేద్కర్, ఎంపీడీవో జయరాం నాయక్, వైద్యాధికారి రామారావు, ఎంపీఓ రాజేశ్వరి,ఆశ కార్యకర్తలు,పరిషత్ కార్యాలయం అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## కండ్ల కలకలానికి అధైర్య పడొద్దు

### జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుంది : డాక్టర్ వసుంధర



**తిరుమలాయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** ప్రస్తుతం సమాజంలో ఎంతో మంది కండ్ల కలకలానికి ఇబ్బందులు పడుతున్నారని కానీ దానికి ఎవరు అధైర్య పడుద్దని, జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని డాక్టర్ వసుంధర తెలిపారు . మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక వైద్యశాలలో విలేకరులతో డాక్టర్ వసుంధర మాట్లాడుతూ అధిక భారీ వర్షాల వల్ల వాతావరణం లో తేమ శాతం ఉండటం వలన ఇలాంటి అంటువ్యాధులు వ్యాపిస్తాయని, జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఎక్కువగా సోకుతాయని వచ్చిన వారిని ప్రత్యేకమైన గదిలో ఐసోలేషన్ వార్డుగా ఏర్పాటు చేసి వారిని ప్రత్యేకంగా ఉంచుతూ ఎప్పటికప్పుడు కండ్ల కలికాలం సోకిన వారిని గుర్తిస్తున్నామని తద్వారా మిగతా వారికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. వీటితోపాటు గ్రామంలో అంటూ వ్యాధులు ప్రభలకుండా ఎప్పటికప్పుడు వైద్య సిబ్బందిని ఆశ వర్కర్లను ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నీటి కుంటలలో ఉన్న నీటిని కుళాయిలలో స్టోరేజ్ ఉన్న నీటిని తొలగిస్తున్నామని బ్లీచింగ్ చల్లిస్తున్నామని ఆమె అన్నారు. దీనికి గ్రామస్తులు గ్రామ సర్పంచులు అందరూ భాగస్వామవుతున్నారని తెలిపారు. ఎలాంటి ప్రజలకు వైద్య సౌకర్యాలు కావాలన్నా సుబ్లేడ్ ఆరోగ్య కేంద్రం ద్వారా అన్నిటికీ వైద్య సేవలు అందిస్తున్నామని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు

### రఘునాథపాలెంలో గడప గడప కు కాంగ్రెస్ : రామసహాయం మాధవీ రెడ్డి



**తిరువమలాయపాలెం, ఆగస్టు 3 (మనం న్యూస్) :** మండలం లోని రఘునాథపాలెం గ్రామం లో ఇంటింటి కి వెళ్లి కాంగ్రెస్ మ్యానిఫాస్టో ను వివరించి రానున్న ఎన్నికల్లో హస్త గుర్తుకు ఓటు వేసి తెలంగాణా, కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చే లా ఆశీర్వదించాలని రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాల తో కూడిన కరపత్రాలను ప్రజలకు అందించారు. అర్హులు అయిన ప్రతి కుటుంబానికి ఇంటి నిర్మానానికి 5 లక్షలు మంజూరి చేస్తామని, గ్యాస్ సిలిండర్ ధరను 5 వందలు చేస్తామని, అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను ఆధుకుంటామని, వృద్ధులకు, వితంతువులకు 4 వేల రూపాయల ఫెంక్షన్ ఇస్తాము అని తెలిపారు. కెసిఆర్, మోడీ ల బూటకపు హామీలను నమ్మి మరోసారి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజరస్, సుబ్లేడ్ మాజీ సర్పంచ్, తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ నాయకుడు భూక్య వీరన్న, మాజీ ఎంపీటీసీ నిమ్మల వెంకన్న, కొండ్రు వెంకన్న నీరుడు పురుషోత్తం, కార్యకర్తలు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన తాటి



**దమ్మపేట, ఆగష్టు 3(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలోని కుడుములపాడు, నందిపాడు, ఒడ్డు రంగాపురం, గుమ్మడివల్లి ప్రాజెక్ట్, కొత్తూరు, బొచ్చువారిగూడెం, నమిలి పేట, గాండ్లగూడెం, అనంతారం గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు కలిగే మేలును (డిక్లరేషన్ )సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కింద వృద్ధులు వికలాంగులు ,వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు నెలకు 4000 రూపాయల పెన్షన్,తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ , నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు



రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతీకి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య , తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని ఆయన ప్రజలకు వివరించారు. ప్రజలందరూ రానున్న 2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జేష్ట సత్యనారాయణ చౌదరి , దాసరి నాగేంద్రబాబు , పొట్ట రాజులు , ముస్తఫా డాక్టర్ , భయ్యా సత్తిబాబు , పుచ్చకాయల రమేష్ , వగ్గేల హేమంత్ , సింహాచలం , నాగరాజు , నల్లపు రామారావు , బయ్యా చిన్నా గ, పుల్లయ్య , కోడూరి శ్రీనివాసరావు , రాంబాబు , కొవ్వాసి దుర్గారావు , కొనకల్ల లక్ష్మణరావు , కోన సత్తిబాబు , గడ్డి సతీష్ , తమ్మిశెట్టి పోసి , భూక్య రామారావు , భూక్య ప్రసాద్ , అనిల్ కృష్ణ , మల్లేష్ తదితర ముఖ్య నాయకులు యువకులు పాల్గొన్నారు....

## ఇది రైతు ప్రభుత్వం

### రైతు బంధు జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు



**దమ్మపేట, ఆగష్టు 3(మనం న్యూస్) :** కేసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుబంధు జిల్లా అధ్యక్షులు పామాయిల్ రాష్ట్ర అడ్వైజర్ కమిటీ సభ్యులు కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రావు జోగేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన అన్నారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల 15 రోజుల్లో 19 వేల కోట్లు రైతు పంట రుణమాఫీ పూర్తి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ఆదేశించిన నేపథ్యంలో, దమ్మపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కేంద్రంలో రైతులతో , ప్రజా ప్రతినిధులతో,పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి,బాణా సంచా కాల్చి,మిఠాయిలు పంచి ఘనంగా సంబురాలు నిర్వహించారు. తదనంతరం జోగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి ఎన్ని అడ్డంకులు వచ్చినా రైతన్నలకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయించడం అత్యంత సంతోషకరమైన విషయమని అన్నారు.. ఆరు నూరైనా రైతన్న సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించేది కేవలం ఒక బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని రాబోయే రోజుల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని జోగేశ్వరరావు అన్నారు..ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న పాత్రికేయులు

### సిపిఐ జిల్లా నాయకులు యార్ల గడ్డ భాస్కరరావు



**దమ్మపేట, ఆగష్టు 3(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో పాత్రికేయుల ఇళ్ల స్థలాల కొరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జయలక్ష్మి టాకీస్ వద్దనుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పాత్రికేయులు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ భావనకు వినతిపత్రాన్ని అందించడం జరిగింది. పార్టీలకు అతీతంగా పాత్రికేయుల ర్యాలీకు మద్దతుగా ఎంపీపీ సోయం ప్రసాద్ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సాధించిన తర్వాత పాత్రికేయు మిత్రుల బ్రతుకులు బాగుపడతాయని కలలుగన్నారని కలలు కలలాగే మిగిలిపోయాయని తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి మేలు జరిగింది తప్ప ఎవరికి ఏ మేలు జరగలేదని అన్నారు. వెంటనే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎల్రక్టానిక్ మీడియా ప్రింట్ మీడియా పాత్రికేయులు పాల్గొనడం జరిగింది

# 10న ఇల్లందులో సీతారాం ప్రాజెక్టు జల సాధనకు సదస్సు

## అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకుల పిలుపు

**ఇల్లందు, ఆగస్టు 03 (మనం న్యూస్):** సీతారాం ప్రాజెక్టు నీళ్లు జిల్లాలో,ఇల్లందు నియోజకవర్గంలో అన్ని ఏజెన్సీ మండలాలకు అందించేందుకు తక్షణమే ఎనులు పూర్తిచేయాలని 10న ఇల్లందులో సదస్సు నిర్వహిస్తున్నట్లు దీనిని జయప్రదం చేయాలని రైతులకు, ఆదివాసీ ప్రాంత ప్రజలకు అఖిలపక్ష నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇల్లందు సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకులు డి శంకర్ అధ్యక్షతన గురువారం అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ప్రాజెక్టుగా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ఉంటుందని, అందులో భాగంగానే ఇల్లెందు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందని కేసిఆర్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ గా మార్చి దాని నుండి బయ్యారం చెరువుతోపాటు డోర్నకల్, పాలేరు నియోజకవర్గాలకు కూడా నీరందిస్తామని ప్రాజెక్ట్ డిపిఆర్ లో ప్రకటించారని, ఇప్పుడు డీ పీ ఆర్ లో పేర్కొన్న ఏజెన్సీ ప్రాంత ఆయకట్టును కూడా అమాంతం తగ్గించి వేశారని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువును, బ్యాలెన్స్ రిజర్వాయర్ గా మారుస్తామన్న బయ్యారం చెరువును డిజైన్ నుండి తీసేసారని, కేవలం నాగార్జునసాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం అవసరమైన పనులకే టెండర్లు నిర్వహించి గుట్టు చప్పుడు కాకుండా పనులు చేసుకుపోతున్నారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ హక్కు-పోరాడిదాన్ని దానిని సాధించుకుందామని అన్నారు. సీతారామ




ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ మండలాలకు సాధించుకునేందుకు పోరాడుదామని, దీనికోసం రాజకీయ పార్టీలు, ఆదివాసి, గిరిజన సంఘాలు పౌర ప్రజాస్వామిక వాదులంతా ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య సిపిఐ ఎంఎల్ రాష్ట్రనాయకులు గౌని ఐలయ్య, సిపిఐ జిల్లానాయకులు కే. సారయ్య, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఏ నబి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పులి సైదులు,టిడిపి నాయకులు ముద్రగడ వంశీ ,వైఎస్ఆర్ సిపి నాయకులు నాగరపు రాములు, మాట్లాడారు. ఈ సమావేశంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలకు చెందిన జే.సీతారామయ్య, డి.శంకర్, ఉమామహేశ్వరరావు, ముసలయ్య, బందంనాగయ్య, యదళ్లపల్లి సత్యం, మోకాళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యటన బాగుంది.. ఈ సారైనా పరిహారం వస్తుందా ?

**బూర్గంపహాడ్ , ఆగస్టు 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పరిసర ప్రాంతాల్లో ఏడుగురు సభ్యులతో పర్యటించిన కేంద్ర బృందం శుక్రవారం పర్యటించారు .ఈ పర్యటనలో ముందుగా మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఉన్న పులితేరు వాగు పరిసర ప్రాంతాల్లో గోదావరి దాటికి దెబ్బతిన్న పడ్డ పంట మొక్కలను పట్టుకొని పరిశీలించారు .సమీప రైతులతో మాట్లాడుతు ఏఏ పంటలు నష్టానికి గురయ్యాయి, ఎంత నష్టం కలిగింది అని అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం పై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటల నష్టాన్ని సంబంధించిన వివరాలను కేంద్ర కమిటీ సభ్యులు ముందు తెలియజేశారు. పంట నష్ట పరిహారం వచ్చినా,కౌలు రైతులకు ఎలాంటి పరిహారం అందడం లేదని కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు . రైతులని వారికి రైతుబంధు,రైతు బీమా వర్తించడం లేదని కనీసం నష్టపోయిన,పంటకు డబ్బులు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఇక్కడి నుండి మండల కేంద్రంలోని కొల్లు చెరువు సమీపంలో వరద ముంపు ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.గోదావరి వరద తీవ్రత ఎలా వచ్చింది ఈ గ్రామానికి అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను అడిగి తెలుసుకున్న కేంద్ర బృందం,దీనిపై కలెక్టర్ వారికి వివరణ చేశారు, అనంతరం అక్కడి నుండి గోదావరి ధాటికి దెబ్బ తిన్న రహదారిని కేంద్ర బృందం క్షుణ్ణంగా పరిశీలించారు.ఇలా ప్రతి ఏడాది మేము ఇలానే ఇబ్బందులు పడాలా...?క్షణక్షణం భయపడుతూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉండాల....?అని పలువు రైతులు అవేదన వ్యక్తం చేస్తు మాకు శాశ్వత పరిష్కారం కల్పించాలంటూ వేడుకున్నారు . గత రెండేళ్లుగా మీ పర్యటన



సరే కానీ మాకు మాకు పంట పరిహారం ఏప్పుడు అని గత ఏడాది పరిహారం అందుతుంది . ఆశ పడ్డ మా ఆశలు ఆవిరి అయ్యాయి అంటు,ఈ ఏడాది అయిన మాకు పంట పరిహారం ఇవ్వాలని కోరారు. మండల కేంద్రంతో పాటు సోంపల్లి గ్రామంలో సుమారు 500 ఎకరాలకు పైగా పత్తి, వరి, మొక్కజొన్న పంట నష్టం వాటిల్లిందని వరి,నారుమడులు మునకకి గురయ్యాయి అని అంచనా వేశారు.ఇంకా మండలంలో పంట నష్టం తెలియాల్సి ఉంది అని తెలిపారు.కేంద్ర బృందం వెంట జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా,జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడు,మండల ఏవో శంకర్,తహశీల్దార్ భగవాన్ రెడ్డి,పాల్వంచ సర్కిల్ సిఐ వినయ్ కుమార్,స్థానిక సర్పంచ్ సిరిపురం స్వప్న మరియు నాగినేని ప్రోలు రెడ్డిపాలెం సర్పంచ్ భూక్య శ్రావణి రైతులు భజన నాగం,మేకల నరసింహారావు,చెన్నం రవి,గ్రామ పెద్దలు జక్కం సుబ్రమణ్యం పలువురు జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, రైతులు, నాయకులు,గ్రామ ప్రజలు ఉన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 (మనంప్రతినిధి):** రైతు రుణమాఫీ చేసిన కేసీఆర్ రైతు బాంధవుడని, 19 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేసిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ కొత్తగూడెం టిఆర్ఎస్ పార్టీ వనమా నాయకత్వంలో కృతజ్ఞతలు తెలుపుతూ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.గతంలో రైతుబంధు రైతు రుణబీమా చేసిన కెసిఆర్ నేడు రైతు రుణమాఫీ చేసి రైతు బాంధవుడయ్యాడని, టిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. నిరంతరం రైతుల కోసం, బలహీన వర్గాల కోసం పాటుపడుతున్న కెసిఆర్ కు ప్రజలంతా అన్నదండగా ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపుసితాలక్ష్మి, ఎంపీపీలు బాధావత్ శాంతి, భూక్యాసోన, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మ



కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూగర్ చైర్పర్సన్ అన్వర్ పాషా, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దామోదర్ యాదవ్, వైస్ చైర్ పర్సన్ కూచిపూడి జగన్, బి ఆర్ఎస్ నాయకులు ఎంఎ రజాక్, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్ బొమ్మిడి శ్రీకాంత్, సంకు బాపన అనుదీప్, నెహ్రూ, జానీ, యాకూబ్ , కౌన్సిలర్లు కొల్లాపూర్ ధర్మరాజు పరమేష్ యాదవ్, లక్ష్మీ ,బండి నరసింహా, రుక్మంగధర్ బండారి, దుర్గేష్, రాజేష్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలంలో సర్వమత శాంతి ర్యాలీ

**భద్రాచలం, ఆగస్టు 3( మనం న్యూస్) :** మణిపూర్ లో జరుగుతున్న హింస కాండను నివారించాలని, భారతదేశంలో శాంతి నెలకొల్పాలని కోరుతూ భద్రాచల పట్టణ




ప్రముఖులు స్వచ్ఛంద సేవా నిర్వాహకులు,మత పెద్దలు ఐక్యంగా పట్టణంలో శాంతి ర్యాలీని నిర్వహించారు.ఈ శాంతి ర్యాలీకి బ్లడ్ డోనర్స్ ఆర్గనైజర్ జిందా,ఎస్ కే అజీమ్, గడ్డం స్వామి ,సరళ నరేష్, సునీల్,వెంకటరెడ్డి ,మున్నాఫ్ తో పాటు వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొని భారతదేశంలో శాంతి కాపాడాలని నినదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అనేక ప్రాంతాలలో మతం పేరుతో విద్వాసాలు జరుగుతున్నాయని,ఇది మన లౌకిక దేశానికి ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో మతసామరస్యాన్ని శాంతిని నెలకొల్పాల్సిన బాధ్యత పాలకులపై ఉందని గుర్తు చేశారు.మణిపూర్ లో హింసను నివారించి శాంతిని నెలకొల్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు మత పెద్దలు స్వచ్ఛంద సేవ నిర్వాకులు అధిక సంఖ్యలో పాల్గొని పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు

# రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి

**చర్ల, ఆగస్టు 3 (మనం న్యూస్) :** లక్షలోపు పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇవాళ్టి నుండే రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుండగా సీఎం కేసీఆర్ నిర్ణయంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు చేసుకుంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రైతాంగానికి



లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడానికి అర్పిస్తూ కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు . మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి కేసీఆర్ ఉన్నాడని. రైతులకు రుణమాఫీ ప్రకటించినందుకు చర్ల మండల రైతుల తరపున కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు.

# పారిశుధ్య కార్మికులకు భోజనం అందజేసిన మాజీ ఎంపీటీసీ

**ఆళ్లపల్లి జులై 3 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ గత 29 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న సందర్భంగా వారికి మండల పరిధిలోని మర్కోడు పంచాయితీ శుద్ధ రేవు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొమరం హనుమంతరావు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తూ వారికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి వేతనాలు చెల్లించాలని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు ప్రమాదవశాత్తు మరణించిన వారికి పది లక్షల ఆర్థిక సాయం అందించలని, అన్ని రకాల కార్మిక చట్టాలను వారికి వర్తించేలా జీవో అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల మండల అధ్యక్షులు పరమ ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి మల్కాపురి శేఖర్, కిసారి సమ్మయ్య, ఇర్పా కృష్ణ, గోగ్గల చలపతి. కిసరి కన్నయ్య, కీసర నరసయ్య, దొడ్డి సువార్త, బొమ్మెర అనసూర్య, నీట్ట ప్రమీల, కండే ముత్తయ్య, కొమరం వెంకటేశ్వర్లు, గడ్డల రవీందర్, నులకతాటి భూషణం, పయం రమేష్, బుడిగం రాజన్న, కొమరం సందీప్, పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవానికి హాజరైన జడ్పీటీసీ శ్రీలత

**బూర్గంపహాడ్ ఆగస్టు 3 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ లో గల మహాత్మా గాంధీ జ్యోతి బాపులే (బాలుర గురుకుల) పాఠశాలలో మొరంపల్లి బంజార ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. విద్యార్థులకు టాబ్లెట్లు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ నాగమణి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యని ఉపాధ్యాయులు, శ్రీనివాస స్కూల్ అధినేత కోటిరెడ్డి, ఆరోగ్యం శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ షాపులకు లాటరీ ద్వారా కేటాయింపు...కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఆగస్టు 3(మనం ప్రతినిధి):** జిల్లాలోని మద్యం అమ్మకాలకు ఎక్సైజ్ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ శశాంక గురువారం లాటరీ ద్వారా కేటాయింపు చేశారు.జిల్లాలో 59 మద్యం విక్రయాలకు ఎక్సైజ్ శాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉండగా అందుకు కమిటీ ఏర్పాటు చేసి 59 షాపులలో 11 ఏజెన్సీ ప్రాంతాలకు కేటాయించడం జరిగింది.అదేవిధంగా కమ్యూనిటీపరంగా షెడ్యూలు తెగలకు 1, షెడ్యూల్ కులాలకు 5, 13 గౌడ కులస్తులకు కేటాయింపులు జరిపారు.ఓపెన్ కేటగిరీలో నాన్ షెడ్యూల్ ఏరియాగా 29 షాపులకు లాటరీ ద్వారా కేటాయింపు జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మద్యం విక్రయాలకుఎక్సైజ్ శాఖ ద్వారా కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఎంపిక చేసేందుకు




లాటరీ విధానాన్ని అనుసరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్ కమిటీ సభ్యులు డిఆర్డిఓ సన్యాసయ్య బీసీ సంక్షేమ అధికారి నరసింహ స్వామి గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎర్రయ్య ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి నారాయణమూర్తి



**గార్ల, ఆగస్టు 03(మనం న్యూస్):** గార్ల మండల నూతన తహశీల్దారుగా ఎస్. వి నారాయణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు.నారాయణ మూర్తి ఖమ్మం జిల్లా వెంసూర్ మండలంలో తహశీల్దారుగా విధులు నిర్వర్తించి ఎలక్షన్ బదిలీలలో భాగంగా గార్ల మండలం నూతన తహసీల్దార్ గా భాధ్యతలు చేపట్టారు.గార్ల ఎఫ్ఏసి తహశీల్దారుగా విధులు నిర్వహించిన వీరన్న డోర్నకల్ మండలం ఉప తహశీల్దారుగా బదిలీ అయ్యారు.

# జిపి కార్మికులకు సంఘీభావం తెలిపిన ఝాన్సీ రెడ్డి

## గ్రామాలలో పేరుకుపోయిన చెత్త

### కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**పెద్దవంగర, ఆగష్టు 3, (మనం న్యూస్):** జిపి పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సంఘీభావం తెలిపారు. గురువారం రోజున మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సిబ్బంది వారి సమస్యలపై నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా వారికి మద్దతుగా మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిపి కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాన్ని గద్దె గద్దించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కార్మికుల సమస్యలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు, డంపింగ్ యార్డ్ ల లాగా గ్రామాల పరిస్థితులు మారాయని, ఎంతో కష్టపడి పని చేసిన జిపి కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించలేదని, ఇలాంటి నియంతృత్వ ప్రభుత్వానికి



తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వం వెంటనే కార్మికుల యొక్క సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు రాకేష్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు వినోద్, రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గు నాయక్, జాటోత్ సునీత సీతారామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**డోర్నకల్ , ఆగస్టు 3 (మనం న్యూస్):** గ్రామపంచాయతీలో గ్రామ రైతులు మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం చేశారు. ఈ



కార్యక్రమంలో డోర్నకల్ ఎంపీపీ డీస్ బాలు నాయక్ తెల్ల బండ తండ సర్పంచ్ శ్రీను నాయక్ వార్డు సభ్యులు 4జి అమలా నరేష్ బానోతు ఉపేందర్ మోహన్ బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు హనుమా బిఆర్ఎస్ నాయకుల కిషన్ బద్రు రమేష్ జగ్గ చంద్రు పత్య లక్కపతి లచ్చి రామ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## బొడ్రాయి తండ సర్పంచ్ తేజవత్ గమ్మి రాజు నాయక్

**డోర్నకల్, ఆగస్టు 3 (మనం న్యూస్):** రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే.. ప్రధాన ధ్యేయంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టి ..రైతు రుణమాఫీ పట్ల తీసుకున్న నిర్ణయం పట్ల



బొడ్రాయి తండ సర్పంచ్ తేజవత్ గమ్మి రాజు నాయక్ హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుల ప్రయోజనాల దృష్ట్యా రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగునీటి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రైతు బంధు తరహాలో విడతలవారీ రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి రాష్ట్ర రైతులందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్, గ్రామ పార్టీ అద్యక్షులు బానోత్ వెంకన్న, రైతులు బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

## డోర్నకల్ మండల అధ్యక్షుడు నున్న రమణ

**డోర్నకల్, ఆగస్టు 3 (మనం న్యూస్):** డోర్నకల్ మండలంలోని మసీద్ సెంటర్ కెసిఆర్, రెడ్యా నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు. డోర్నకల్ మున్సిపాలిటీ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలు,మన తెలంగాణలోనే ఉన్నాయని రైతుబంధు రైతు బీమా కళ్యాణ్ లక్ష్మి రైతులకు రుణమాఫీ తో పాటు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న మన టిఆర్ఎస్ పార్టీకే ఉందని భారత దేశంలో ఏ పార్టీకి లేదని మాట్లాడుతూ మరొక్కసారి గెలిపించుకోవాలని డి ఎస్ రెడ్యానాయక్ డోర్నక్ డోర్నకల్ నియోజకవర్గంలో అత్యంత మెజార్టీతో గెలిపించుకొని తెలియజేశారు. తదనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నున్న రమణ మాట్లాడడం జరిగింది కెసిఆర్ దేశానికి ఒక రోల్ మోడ్లని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ



కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్ మున్సిపాలిటీ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, ఎంపీపీ బాలునాయక్, జడ్పిటిసి కమలా రామనాథం, సురేందర్ జైన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కి హర్షం వ్యక్తం చేసిన రైతులు

**డోర్నకల్, ఆగస్టు 3(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా డోర్నకల్ మండల కేంద్రంలోని వెన్నారం శివారు రాము తండా గ్రామంలో ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ ఆదేశాల మేరకు గురువారం రాము తండా గ్రామంలో తండా సర్పంచ్ నునావత్ బద్రు నాయక్ రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నునావత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లావుడియా సోనీ బిఆర్ఎస్ ముఖ్య నాయకురాలు, నునావత్ బాలు,నునావత్ నరేష్, ఆర్ఎంపీ డాక్టర్ గార్ల వెంకన్న, బానోత్ రాంబాబు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు తదితరులు పాల్గొన్నారు



# రుణమాఫీ కి హర్షం వ్యక్తం చేసిన రైతులు

**మహబూబాబాద్, ఆగస్టు 02 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గారి ఆదేశాల మేరకు గురువారం మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, జెడ్పిటిసి ప్రియాంక, తేళ్ల శ్రీను, పిఎసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్ , ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, సుధగాని మురళి , యాళ్ల మురళీధర్ రెడ్డి , అశోక్, చిట్యాల జనార్ధన్,



మార్నేని రఘు, అంబాల శివకుమార్, బండి వెంకన్న, కొండ్ర ఎల్లయ్య, భారాస నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.